


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మే 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## కులగణనలో తెలంగాణ రోల్ మాడల్



మా అనుభవాన్ని ఉపయోగించుకోండి

మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం

రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు

రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి

పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి

ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి

మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్:** కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ

మిగతా 2లో

## సమ్మె ఆలోచన విరమించుకోండి

ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది

సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే

గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం

మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు

మిగతా 2లో






## మరో అంతర్జాతీయ ఆహ్వానం..

### ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కేటీఆర్

కార్మికుల త్యాగం వెలకట్టలేనిది..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

ఎన్నో పథకాలు అమలుచేశాం

ఆర్టీసీ కార్మికులకు జీతభత్యాలు పెంచాం

సింగరేణికి బోనస్ ఇచ్చాం

మహిళలకు భద్రత కల్పించాం

ఎక్స్ వేదికగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు

**హైదరాబాద్:** మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు. "భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు" అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా

మిగతా 2లో

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్



వేవ్స్ సదస్సు

ప్రారంభంలో ప్రధాని మోడీ

హాజరైన చిత్రరంగ ప్రముఖులు

**ముంబయి:** భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్మాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్ మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్

మిగతా 2లో

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

జనన, మరణ ధ్రువీకరణ

రికార్డులతో ఓటర్ అనుసంధానం

**న్యూఢిల్లీ:** ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా

మిగతా 2లో







## రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది

మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే

కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

బిసి బిల్లు ఆమోదించినందుకు
గవర్నర్‌కు కృతజ్ఞతలు

2లో

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్



తెలంగానలోనూ తూతూత మంత్రంగా సర్వే

ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో

మిగతా 2లో

## 'ధ్రువ్' హెలికాప్టర్లకు లైన్ క్లియర్



'ఏ ఒక్కరినీ వదిలిపెట్టం'..

పహల్గాం ఘటనపై అమిత్ షా

సరిహద్దులో సైన్యాన్ని మోహరిస్తున్న పాకిస్థాన్!

పహల్గాంలో కొన్ని రోజుల ముందునుంచే పాగా..

నాలుగు చోట్ల రెక్కీలు..!

**ఇంటర్నెట్ డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొన్ని నెలల క్రితం నిలిపివేసిన అధునాతన తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఆర్మీ ఎయిర్‌ఫోర్స్‌ల్లో వాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ.. నౌకాదళంలో ఉన్న ఈ హెలికాప్టర్లకు మాత్రం అనుమతివ్వలేదని తెలిసింది. ఈ ఏడాది జనవరి 5న గుజరాత్‌లోని పోరుబందర్‌లో కోస్టుగార్డుకు చెందిన ధ్రువ్ హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో ఇద్దరు పైలట్లు సహా మరో డైవర్ ప్రాణాలు కోల్పోయారు. అంతకుముందు ఓసారి ఈ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఇలా సాంకేతిక లోపం తలెత్తడం, ఈ క్రమంలో ప్రమాదానికి గురవుతున్న నేపథ్యంలో ధ్రువ్ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం శ్రీనగర్‌తోపాటు పరిసర

మిగతా 2లో




భువనగిరి మండలం అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాజ్ పూర్ గ్రామానికి చెందిన 16 మంది 10వ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత మార్కులు సాధించిన విద్యార్థులను బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ విద్యార్థిని,విద్యార్థులను సత్కరించి అభినందించారు. పై చదువుల్లో కూడా ప్యాంటు పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి, ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు

## మొదటి పేజీ తరువాయి

### కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యంగ బద్దంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు.

### ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫోటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫోటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది.

### కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

మొదటి పేజీ తరువాయి



ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

### రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

**హైదరాబాద్:** రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు.

**నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు**

రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలవనున్నారు. ఏప్రిల్ 8వ తేదీన బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కాంగ్రెస్ బీసీ నేతలు ధన్యవాదాలు తెలపనున్నారు. ఉదయం రాజ్ భవన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు- మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, కేశవరావు ,మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, దండే విఠల్, విజయశాంతి, నారాయణ, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వాకటి శ్రీహరి, మక్కన సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

మొదటి పేజీ తరువాయి

చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్ళు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# మరో అంతర్జాతీయ ఆహ్వానం..

మొదటి పేజీ తరువాయి

చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

**కార్మికుల త్యాగం వెలకట్టలేనిది..**

కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుందని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గురువారం మేడే సందర్భంగా ఎక్స్ వేదికగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. 'కార్మికుల కోసం కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఆర్టీసీ కార్మికులకు జీతభత్యాలు పెంచాం. ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతోపాటు వారికి భరోసా కల్పించాం. సింగరేణి కార్మికులకు బోనస్‌తోపాటు ఉద్యోగ భద్రత కల్పించాం. ఆటో డ్రైవర్లకు, అసంఘటిత కార్మికులకు ఆర్థికసాయంతోపాటు సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. లక్షల మందికి ఉద్యోగాలు కల్పిం చాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాం' అని గుర్తుచేశారు. కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ తరఫున నిరంతరం పోరాడుతామని, మేడే స్ఫూర్తితో కార్మికుల ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దామని సూచించారు. కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శు భాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీఎస్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం.

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

**వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**మహబూబ్‌నగర్:** ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.

# విశ్వవిద్యాలయాల్లో మల్టీ డిసి ప్లీనరి విద్యా పరిశోధన అనే అంశంపై ఓయులో జాతీయ సదస్సు

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 1:** విద్యా బోధన, పరిశోధనల్లో ఆధునిక సాంకేతిక సవాళ్లను అధిగమించేందుకు అధ్యాపకులు నిత్య అభ్యాసకులుగా ఉండటం అనివార్యమని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉషా కింద "విశ్వవిద్యాలయాల్లో మల్టీ డిసిప్లినరీ విద్యా, పరిశోధన" అనే అంశంపై న్యూ ఢిల్లీలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. విశ్వవిద్యాలయాల అధ్యాపకుల నిరంతర అభ్యసనపై సదస్సు ప్రత్యేకంగా చర్చించింది. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ సహా ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకుని బోధనా విధానాలను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత వృద్ధి చేయటం, సమకాలీన బోధనా సవాళ్లను పరిష్కరించేందుకు అధ్యాపకులను సన్నద్ధం చేసే వ్యూహాలను ప్రొఫెసర్ కుమార్ తన సెషన్ లో నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన రెండురోజుల సదస్సును కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి డాక్టర్ సుకంత మజుందార్ ప్రారంభించగా... మే ఒకటిన ముగింపు సమావేశానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో ప్రధానంగా 12 అంశాలపై నిపుణులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలు చర్చించారు. ఇందులో జాతీయ విద్యావిధానం అమలు %-% యూజీసీ నిబంధనలు, విభిన్న కోర్సుల కోసం క్లస్టరింగ్ - పరస్పర సహకారం, పరిశ్రమలతో అనుసంధానం ద్వారా నైపుణ్యాల కల్పన, పరిశ్రమల్లో అప్రెంటిస్ షిప్ ద్వారా



ఉద్యోగావకాశాలు, డిజిటల్ ఇనిషియేటివ్స్ %-% ఈ గవర్నెన్స్, భారతీయ జ్ఞాన వ్యవస్థ, ఈక్విటీ, %ఖఎఎవంం ాశీ ఫ్రఅస్త్రఫ్రవతీ వంబఎఖ్అశీఅ%బీ పరిశోధన, ఆవిష్కరణల్లో అంతర్జాతీయీకరణబీ ఉన్నత విద్యలో భారతీయ భాషలను ప్రోత్సహించడంబీ మలవియా మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ -ఉన్నత విద్య యొక్క అధ్యాపకుల సామర్థ్యంబీ నాణ్యమైన విద్యను అందించడం: అక్రిడిటేషన్ మరియు ర్యాంకింగ్. అనే అంశాలపై చర్చ జరిగింది. దేశ వ్యాప్తంగా 52 విద్యా, పరిశోధనా సంస్థలతో పాటు దేశ వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాల నుంచి ఉప కులపతులు ఈ ఇతివృత్తాలపై పత్ర సమర్పణ చేశారు. యూజీసీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జె.కె త్రిపాఠి మార్గనిర్దేశనంలో జరిగిన మేధోమథనం, ఆలోచనల ద్వారా అధ్యాపకుల శిక్షణపై ఓ డాక్యుమెంట్ రూపొందించారు. తద్వారా నూతన విధానాలు అందుబాటులోకి వస్తాయి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడ విశ్వవిద్యాలయం, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా అవధ్ యూనివర్శిటీ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, జై నారాయణ్ వ్యాస్ విశ్వవిద్యాలయాలు ఇందుకు సంబంధించిన నైపుణ్యాలను అందించారు. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సుకు తెలంగాణ నుంచి ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం, రూసా 2.0 నోడల్ అధికారి ప్రొఫెసర్ సి. శ్రీనివాసులు, కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రూసా 2.0 సమన్వయాధికారి ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. ఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీమతి ఎ. శ్రీదేవసేన, పీఎం ఉషా ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ సౌందర్య జోసఫ్ లు పాల్గొన్నారు.



## మాజీ పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హన్మంతు రావు నీకలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

**సంస్థాన్ నారాయణపూర్ మే 1:( వార్త మిర్రర్):** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా హైదారాబాద్ గాంధీ భవన్ లో ఐఎన్టియూసి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ పార్లమెంటు సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి మేడే శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక్క కష్టజీవికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని, మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాది రాళ్లని కైసర్ తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కార్మికుల అభివృద్ధికి దోహద పడుతుంది అని అన్నారు. ఐఎన్టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్,జిల్లా కార్యదర్శి రాచకొండ లింగస్వామి, మునుగోడు నియోజకవర్గ ఐఎన్టీయూసి అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే ఆరోగ్యం: తేళ్ల బాల్ రాజ్

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 1** .....యోగాను నిరంతరం సాధన చేయడం ద్వారా మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని ఆయుర్ ఆరోగ్య రహస్య మెడిటేషన్ యోగా (ఏఏఆర్ఎంవై) రీసర్చ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తేళ్ల బాల్ రాజ్ అన్నారు. ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మేడి బాయి ఆర్య సమాజ్ లో ఏఏఆర్ఎంవై ఆవిర్భావ సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తేళ్ల బాల్ రాజ్ మాట్లాడుతూ ఏఏఆర్ఎంవై లక్ష్యాలను ప్రకటించారు. యోగా శిక్షకుడిగా తనకు ఉన్న అరవై ఏళ్ల అనుభవం గురించి వివరించారు. వీధి వీధికీ, వాడవాడకీ యోగా గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆ దిశగా తాము కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆర్య సమాజ్ ప్రాంగణంలో ఉదయం ఐదున్నర గంటల నుంచి రెండు గంటలపాటు ప్రతిరోజు ఉచిత యోగా శిక్షణ అందజేస్తున్నట్లు చెప్పారు. దాదాపు 60 ఏళ్ల నుంచి ఇది కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాంతోపాటు తమ సంస్థ తరపున యోగా టీచర్ ట్రైనింగ్ కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏఆర్ఎంవై ప్రతినిధులు కస్టమ్స్ మాజీ కమిషనర్ మంగబాబు, సహజ డెవలపర్స్ డైరెక్టర్ ప్రసన్న, డాక్టర్ రామకోటేశ్వరరావు (ఆర్కే చౌదరి) తదితరులు పాల్గొన్నారు

## 139వ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన...( డీజే కె.వి) దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు, బొజ్జ రమేష్

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 1** ....దళిత జన కార్మిక విభాగం ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. 1886 మే 1 అధిక పని గంటలకు వ్యతిరేకంగా విరోచితంగా 8గంటల పనిదినాన్ని కార్మికులు సాధించుకున్న దినం మేడే అని (%ణజీఖఎ%)రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ పేర్కొన్నారు... చిన్న సన్నకారు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్నా ప్రతి కార్మికునికి సంక్షేమ బోర్డు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత జీవిత భద్రత 25లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించి... కనీస వేతనాలు అమలుపరచి పురుషులతోపాటు స్త్రీలకు కూడా సమాన హక్కులు కల్పించి %జూ× ్రాఖీ% సౌకర్యం కల్పించి కార్మికులకు ఉచిత వైద్యం కార్మికుల పిల్లలకు ఉచిత విద్యా తో పాటు వైద్యం కల్పించాలని అదే మాదిరిగా వారంలో ఒకరోజు సెలవు ప్రకటించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుచరిస్తున్న నిర్లక్ష్యం వీడి బాధ్యతగా వహించాలని నిరుపేదలైన శ్రమను కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని మరియు కార్మికుల హక్కుల కోసం కార్మికుల చట్టాల



కోసం ఆనాడే మేడే సందర్భంగా తమ విలువైన ప్రాణాలు త్యాగాలు చేసి అనేకమంది కార్మికులు రక్త తర్పానంలో తడిసి అమరులయ్యారన్నారు. వారి స్ఫూర్తితో కార్మిక క్షేమం సంక్షేమం అభివృద్ధి కొరకు పోరాటాల ఉధృతం చేయాలని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాన్ని వారాంతపు సెలవులు కాపాడుకోవాలని బొజ్జ రమేష్ అన్నారు... కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4లేబర్ కోడ్లు కార్పొరేట్ పెట్టుబడుదారుల పరిశ్రమల యజమాన్యాలకు ప్రయోజనాలు చేకూర్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని కనుక కేంద్ర ప్రభుత్వం తక్షణమే తీసుకువచ్చిన 4లేబర్కోడ్లు రద్దు చేయాలని కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని వారి అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని నేడు పేరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరడం జరిగింది... మరి ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పల్ కాంసెన్సీ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మజీద్, నాచారం 6వ డివిజన్ అధ్యక్షులు చేర్యాల బాలయ్య, సంజయ్, ఇప్పల కుమార్, పులి శ్రీకాంత్,గంధం కళ్యాణ్, పరమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గొట్టిముక్కల పాండురంగరావు.....

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ద్వారాక నగర్ లో మేడే వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర చలాన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు మరియు తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షులు పులి అమృత్. జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్. మరియు నాయకులు అశోక్ శోభన్ క్రిష్ణ భాజీ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగరావు మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వా రి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుంది. కార్మికులు పోరాడి సాధించిన రోజు ఈరోజు ప్రతి ఒక్కరికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు అని గొట్టిముక్కల పాండురంగ రావు తెలియజెశారు.

## రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం, కార్మిక, ఉద్యోగుల హక్కులను కాపాడటానికి పెద్ద ఎత్తున పోరాటం చేయాలి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి...

**నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి:**మేడే స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాలను, హక్కులను రక్షించడానికి, పెరుగుతున్న ధరలను అరికట్టడానికి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఎర్రజెండాను ఎగరవేశారు. పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి సంతాపం ప్రకటించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ 1886లో 18 గంటలు, 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని ఈ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారని అన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసు కాల్పుల్లో మరణించిన కార్మికుని రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాగా ఎగురవేశారు. 1890 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మేడే నిర్వహించుకుంటున్నారని తెలిపారు .1823లో మద్రాసు పట్టణంలో కార్మిక నాయకుడు సింగర్ వేలు మొట్టమొదటిసారిగా మేడేను నిర్వహించారని, ఆ అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పనిదినం నేడు భారతదేశంలో



ప్రమాదానికి గురి అవుతుందని బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు, విద్యుత్ సంస్కరణలు, వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చిందని గుర్తు చేశారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు పోరాడే హక్కు భేరసారాలు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో పాసిస్ట్ పార్టీ బిజెపి అధికారంలో ఉందని అది మతోన్మాదం పెంచి పోషిస్తున్నదని అధికారం కోసం మత ఉన్మాదం రెచ్చగొడుతుందని భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. గతంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పట్టుదలతో చేపట్టిన సార్వత్రిక సమ్మె లక్షలాది మందితో కార్మిక కర్షక మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ బలమైన ఉద్యమాన్ని నిర్మించామని, ఇదే మాదిరిగా 2025 మే 20న దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ సంఘాలు కార్మిక కర్షక సంఘాలు నిర్వహించే గ్రామీణ బందును జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో సమస్యల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధమవుతామని పాలకులు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని లేనిచో ఉద్యమాలు ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తిరిగి అధికారం రాకుండా చూడడమే నేడు కార్మిక వర్గం, ప్రజల ముందున్న పెద్ద సవాల్ అని, బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా గ్రామ దేవతలను విగ్రహా ప్రతిష్టాపన

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధమే 1:**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో శ్రీ ముత్యాల పోచమ్మ,నల్ల పోచమ్మ, సార్గమ్మ, కట్ట మైసమ్మ, మారెమ్మ, మహాలక్ష్మీ, తాత అమ్మ ల విగ్రహా ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని, ప్రజలందరికి దేవతల దీవెనలు ఉండాలంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో కట్కాపూర్ గ్రామ ప్రజలు సోదరీమణులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్మిద్ద ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**కల్వకుర్తి మే 1 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కుర్మిద్ద గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుర్మిద్ద నాయకులు పూలగుర్ల కృష్ణారెడ్డి, దామోదర్ గౌడ్, వర్కాల రవి, బిసా బాలరాజు, అమరేందర్ రెడ్డి, ఇరువురి ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. గ్రామ నాయకులు పూలగుర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడాలు వ్యక్తం యొక్క దేహానికి సంబంధించినవి మానసిక ఉల్లాసాన్ని ఆనందానికి కలిగిస్తాయని, చదువుతోపాటు ఆటల్లో కూడా చురుకుదనం కనబరచాలని, నేటి సమాజంలో వ్యాయామానికి టైం చాలా తక్కువగా కేటాయిస్తున్నారని మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలుగుతాడని



అందుకే మనిషికి వ్యాయామం చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



**వార్త మిర్రర్ ప్రతినిధి మే 1:**ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా భువనగిరి పురపాలక సంఘం డంపింగ్ యార్డ్ వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టీ యు సి గౌరవ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఐ ఎన్ టీ యు సి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం ఈరోజు ఇంత ఘనంగా జరుపుకుంటున్నామంటే దీని వెనుక ఎంతోమంది కార్మికుల చెమట కష్టం ప్రాణ త్యాగాలు ఉన్నాయని అన్నారు ముఖ్యంగా కార్మికుల సంక్షేమం కోసం భారత రాజ్యాంగంలో అనేక చట్టాలను చేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దక్కుతుందన్నారు కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా అంబేద్కర్ కృషితో కార్మికుడు చేసే పనికి పని గంటల విధానం ఎనిమిది గంటలకు కుదించడం జరిగింది, లింగ బేధం లేకుండా అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం, కార్మికులకు పరిహార చట్టం, కార్మికులకు రక్షణ చట్టం, స్త్రీలకు ప్రసూతి ప్రయోజనాల చట్టం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో చట్టాలు కార్మికులకు జీవితలలో వెలుగులు నింపే చట్టాలను తీసుకురావడం జరిగింది మరియు ముఖ్యంగా భువనగిరి పురపాలక సంఘం లో గతంలో మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా ఇచ్చే జీతాలు జనరల్ ఫండ్ లేకపోవడం వల్ల కార్మికులకు సరైన సమయంలో జీతాలు చెల్లించక పోవడంతో కార్మికులు ఒక పూట తింటూ మరో పూట పస్తున్న అంటూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఆనాటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి పారిశుద్ధ్య కార్మికుల జీతాలు మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి జీతాలు చెల్లించడంతో సరైన సమయంలో కార్మికులకు జీతాలు అందడం లేక అనేక ఇబ్బందులు కార్మికులు ఎదుర్కొంటున్నారని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగానే 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించే విధంగా ప్రత్యేక జీవో తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దక్కుతుందని అన్నారు భువనగిరి పురపాలక సంఘం కార్మికులు చేసిన పోరాటమే నేడు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు అందించిన ఘనత మన కార్మికులకు దక్కుతుందని అన్నారు స్థానికంగా మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులకు డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సరైన జీతాలు ఇవ్వకపోవడం ఏరియల్ పిఎఫ్ మరియు పారిశుద్ధ కార్మికులకు ప్రతి ఆరు నెలలకు అందించే సబ్బులు దుస్తులు నూనెలు సరైన సమయం కు రావడం లేదని మా దృష్టికి కార్మికులు తీసుకోవడం జరిగింది ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చర్చించి కార్మికులకు నిర్వహించే పనికి సరైన జీతం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని కొన్ని సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్, వడిచెర్ల కృష్ణ యాదవ్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజు పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకురి ప్రకాష్ మున్సిపల్ జవాన్లు గాయపాక రమేష్ గంగారం నర్సింగరావు కాకునూరి రాములు బర్రె శ్రీధర్ నర్సింగ్ కార్మికులు శివ వీరయ్యనరేందర్, కుమార్, ఉమేష్, శివ, రాజేష్, మల్లికార్జున్, శ్రవణ్, సురేష్, నర్సింహా,సుధాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఒక దళిత బిడ్డను ఆదివాసి బిడ్డను రాష్ట్రపతులను చేసినఘనత బిజెపీ దే
## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్



**యాదాద్రి వార్త మిర్రర్** ప్రతినిధి:స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తు న్నారు. బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసింది. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు. 60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది. మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది. ఇది హర్షణీయం. ఓబీసీలకు గొప్ప గుర్తింపు. రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.మోదీ గారికి మంత్రులకు కృతజ్ఞతలు. బీజేపీ ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని ఇది నిరూపించింది. జక్కలి రాజు యాదవ్

## మహాప్రస్థానంలో పని చేస్ కార్మికులుకు సన్మానం



**శేరిలింగంపల్లి వార్త మిర్రర్** :కార్మికుల దినోత్సవం సందర్బంగా రాయదుర్గం లోని వైకుంఠ మహా ప్రస్థానం లో పనిచేసే వారందరికీ శాలువాతో సత్కరి ంచిన శేరిలింగంపల్లి సీనియర్ నాయ కులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్మికులు దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగంగా మహా ప్రస్థానంలో పనిచేసేవారందరికీ బహుమతులను మరియు స్వీట్ బాక్స్ లను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ "ప్రతి మనిషి ఆఖరి మజిలీ చావు, అట్టి ఆఖరి గమ్యంలో మీరంతా అందించే సేవలు ఆదర్శప్రాయం అని, అతి ముఖ్యంగా కరోనా సమయం లో మహా ప్రస్థానం సిబ్బంది అందించిన సేవలను ఎప్పటికి మర్చిపోలేమనీ కొనియాడారు. ఒక మనిషి చనిపోతే సొంత కుటుంబికులే రాలేని రోజుల్లో మీరే అన్ని అయ్యి అంత్యక్రియలు చేయడం ఎంతో ఆదర్శం. మీరు అందించే సేవలకు మేము మా తృప్తి కొరకు అందిస్తున్న ఈ చిన్న కానుక".భవిష్యత్తులో ఏవరికి ఏ అవసరం వచ్చినా ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాప్రస్థానం మేనేజర్ రాజ్ కుమార్, మహా ప్రస్థానం సిబ్బంది మరియు నాయకులు అంజమ్మ, దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 1936 ఆగస్టులో అంబేడ్కర్ 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ(ఐఎల్‌పీ)'ని స్థాపించిన.. అంబేద్కర్



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 01**: చౌటుప్పల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డు ఉన్న అంబేద్కర్ విగ్రహం నికి పూలమాలవేసి ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మన దేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన లేకుంటే ఈ దేశంలో కార్మిక చట్టాలే లేవు. ఆయన చేసిన కృషి, త్యాగాలను మేడే సందర్భంగా ఈ దేశ కార్మికలోకం, కమ్యూనిస్టులు గుర్తు చేసుకోవాలి. పని గంటలను 12 నుంచి ఎనిమిదికి తగ్గించాలని 1942 నవంబరు 27న ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో అంబేద్కర్ తొలిసారి ప్రతిపాదించారు. 1945 నవంబరు 27, 28 తేదీల్లో జరిగిన ఏడో సదస్సు... కర్మాగారాల్లో వారానికి 48 గంటల పని విధానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 1923 నాటి కార్మికుల పరిహార చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, 1943 నాటి కర్మాగారాల చట్టాలలో కార్మికులకు అనుకూలంగా సవరణలు తీసుకొచ్చేందుకు వివిధ స్థాయిల్లో అంబేద్కర్ చర్యలు చేపట్టారు. పరిశ్రమల్లో రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించారు. బ్రిటన్ తరహాలో వారానికి 48 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారు. కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా అంబేద్కర్ కృషితో వచ్చిన నిబంధనలు, మారిన లేదా తెచ్చిన చట్టాలు ఇవీ... పనిగంటలు ఎనిమిదికి తగ్గింపు, లింగభేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం, వేతన చెల్లింపు చట్టం, కనీస వేతనాల చట్టం, ఉద్యోగుల వేతన సవరణ చట్టం, భారత కర్మాగారాల చట్టం, భారత కార్మిక సంఘ చట్టం, కార్మికుల పరిహార చట్టం, కార్మికుల రక్షణ చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, కార్మిక రాజ్య బీమా(ఈఎస్ఐ) చట్టం, మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం, బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి, బోనస్ చట్టం, మహిళా కార్మికుల సంక్షేమ నిధి, బొగ్గు గనుల్లో భూగర్భ పనుల్లో మహిళల నియామకంపై నిషేధం పునరుద్ధరణ, వేతనంతో కూడిన సెలవులు, సామాజిక భద్రత. కార్మికుల కోసమే పార్టీ పెట్టిన తొలి భారతీయ నాయకుడు ఆయనే. 1936 ఆగస్టులో అంబేద్కర్ 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ(ఐఎల్‌పీ)'ని స్థాపించారు. తమది కార్మికుల పార్టీ అని ఐఎల్‌పీ ప్రకటించుకొంది. ప్రభుత్వ, ప్రైవేట్ అసంఘటిత కార్మికులందరికీ ఎన్నో హక్కులు, భద్రతను కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. కాబట్టి మేడే సభల్లో ఆయన చిత్రపటాన్ని పెట్టి, కార్మికుల ప్రయోజనాలకు అయన చేసిన కృషి గురించి కార్మిక లోకం, కమ్యూనిస్టులు స్మరించుకోవాలి. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



## పారిశుధ్య కార్మికుల కు టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ లు అందజేసిన అజారుద్దీన్...

**మాదాపూర్ వార్త మిర్రర్ :** ప్రపంచ కార్మికులు ఘనంగా జరుపుకునే మే డే సందర్భంగా మాదాపూర్ వార్డు ఆఫీస్ వద్ద ఐ ఎన్ టి యు సి శేరిలింగంపల్లి జోన్ నాయకులు సయ్యద్ అజారుద్దీన్ అద్వర్యంలో నిత్యం నగరంను స్వచ్ఛంగా ఉండేలా చేసే పారి శుధ్య కార్మికులకు టిఫిన్ బాక్స్ లు వాటర్ బాటిల్ లు అందజేశారు.



## కమలాపూర్ లో ఈనెల 4వ తేదీన ఈదమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజ
### ఎమ్మెల్యే బాలునాయక్ ఆహ్వానించిన కమిటీ సభ్యులు

**దేవరకొండ మే 01 వార్త మిర్రర్ :** దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామంలో ఈనెల 4 తేదీ ఆదివారం నాడు గ్రామంలో ఈదమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం భూమి పూజ కోసం దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానించిన కమిటీ సభ్యులు. అనంతరం భూమి పూజ కరపత్రాలను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కమిటీ అధ్యక్షులు నర్రబాలు కార్యదర్శి రేపాని ఇద్దయ్య ప్రధాన కార్యదర్శి రేపాని యాదయ్య ఉపాధ్యక్షులు పల్లపు వెంకన్న కోశాధికారి బోదాసు యాదయ్య కమిటీ కార్యవర్గ సభ్యులు నర్ర కిషోర్ రేపాని అనిల్ బోదాసు రాములు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ కొర్ర శిరీష



**నేరేడు గొమ్ము మే 01 వార్త మిర్రర్** :నేరేడు గొమ్ము మండలం కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాల లో పదవ తరగతిలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ కొర్ర శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆదర్శ ఉన్నత పాఠశాల నేరడు గొమ్ము మండల కేంద్రంలో మండలంలో మొదటి స్థానంలో గొడుగు ప్రణవి 494/600,తిగుళ్ల శ్రావణి 484/600 విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్థిక శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ వారు రానున్న రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద నిరుపేద విద్యార్థులకు ఇంతటి చక్కటి అవకాశాన్ని కల్పించినా ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు మానసికంగా వారికి అండదండగా ఉంటూ స్థానంలో విద్యార్థులు నిలవడానికి తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో ఉందని ఆమె కొనియాడారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు విద్యార్థు లు మంచి పేరును తీసుకొచ్చారని అదేవిధంగా వారు రానున్న రోజుల్లో కళాశాల పేరును ఖ్యాతిని మరింత పెంచేలా ఉన్నత చదువులు ఉండాలని ఆమె పేర్కొన్నారు.



## కస్తూరి ప్రభాకర్ పదవి విరమణ విద్యా సదస్సులో అలరించిన మాట పాట
### ఉపాధ్యాయులను పొగిడిన గోరేటి

**మిర్యాలగూడ మే 1:-( వార్త మిర్రర్)** కవి ,రచయిత ,తెలంగాణ ఉద్యమకారుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మిర్యాలగూడకు చెందిన కస్తూరి ప్రభాకర్ ఉపాధ్యాయ విరమణ సందర్భంగా నిర్వహించిన విద్యా సామాజిక సాహిత్య సదస్సులో ఆయన రచించిన మట్టికాళ్ల ముట్టడి, మధనం, ప్రభాకర చలనం పుస్తకాలను ఆవిష్కరించారు. మూడు సెక్షన్లో జరిగిన కార్యక్రమంలో రెండవ సెక్షన్లో మట్టి కాళ్ళ ముట్టడి పుస్తక ఆవిష్కరణను నిజాం కాలేజ్ ప్రిన్సిపల్ కాసిం, ఇతరులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ ప్రభాకర్ విద్యాభ్యాసంతో పోరాటాలలో పాల్గొన్న తర్వాత ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నెరవేరుస్తూ ఏటి సమాజంలో విద్యార్థి విద్యాంశాల విషయాలతో పాటు, సామాజిక విషయాలను తెలియ చెపుతూ విద్యార్థులను మార్గదర్శకంగా నిలవడం గొప్ప విషయమని అన్నారు. నేటి పరిస్థితిలో దేశంలో ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్ట పరచడంలో ఉపాధ్యాయులపాక కీలకమని అందుకు ఉపాధ్యాయులు తమ బాధ్యతగా విద్యా విషయాలతో పాటు, సమాజానికి ఉపయోగపడే విద్యార్థుల తీర్చిదిద్దాలని అన్నారు. తదుపరి మూడో సెక్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రజావాగ్గేయకారుడు గోరేటి వెంకన్న విద్యా, ఉపాధ్యాయులు వారి గొప్పతనాన్ని వివరిస్తూ చేసిన ప్రసంగం, ఆటపాటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.





# నోటుకు బిర్యానీకి అమ్ముడుపోని వారే కమ్యూనిస్టులు

## జగతి ఉన్నంతవరకు ఎర్ర జెండా ఉంటుంది

### ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న

## సమాజానికి ఎర్రజెండా అవసరం...

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

## మిర్యాలగూడలో మేడే సిఐటియు భారీ ప్రదర్శన

**ఏర్యాలగూడ మే 1:-( వార్త మిర్రర్):** జగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటదని, నోటుకు బిర్యానీ ప్యాకెట్ కు అమ్ముడుపోని వారే నిజమైన కమ్యూనిస్టులని ఎమ్మెల్సీ, ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న అన్నారు. మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి తెలంగాణ చౌ రాస్తా, బస్టాండు మీదుగా రాజీవ్ చౌక్ వరకు కోలాటాలు, బాణసంచా కాల్చుతూ భారీ ప్రదర్శన రాజీవ్ చౌక్ వరకు జరిగిన అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా అంటేనే పేదల పార్టీ అని నిరంతరం పేదల కోసం పోరాటాలు ఉద్యమాలు చేస్తుంటుందని అలాంటి పార్టీలో కార్యకర్తలుగా పనిచేయడం నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఒక్కొక్క కార్యకర్త లక్ష మందితో సమానమని చెప్పారు. కొన్ని పార్టీలు నోట్లు బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి జన సమీకరణ చేసి గొప్పలు చెప్పుకుంటారని కానీ కమ్యూనిస్టు పార్టీ సభలకు మాత్రం ప్రజలు స్వచ్ఛందంగా వస్తారని తెలిపారు. ఎర్రజెండాను చూస్తేనే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయన్నారు. ప్రజలు ఉన్నంతవరకు వారి సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పనిచేస్తుందని తెలిపారు. ఎప్పటికైనా సమాజానికి ఎర్రజెండా అవసరం ఉంటుందని కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమన్నారు. అనంతరం పాటలతో ఉత్తేజపరిచారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో 80 శాతం మంది ప్రజలు పేదరికంతో అల్లాడుతున్నారని పాలకులే ఈ విషయాన్ని పదే పదే గుర్తు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. పేదల కష్టాలు తీర్చాల్సిన పాలకులు పేదలను మరింతగా పేదరికంలో నెట్టివేస్తున్నారన్నారు. దేశానికి యుద్ధం కాదని దేశ ప్రజలకు శాంతి అవసరమన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి తమ హక్కులను, చట్టాలను సాధించుకున్నారని కానీ ఇప్పటి ప్రభుత్వాలు వాటిని రద్దు చేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. చట్టాలను కాలరాసి కొత్త చట్టాలు తీసుకొచ్చి కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానం కార్మికుల హక్కు అని దానిని రద్దు చేస్తే కార్మికు లోకం ఉవ్వెత్తున ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. దేశ సంపదను పేద ప్రజలకు పంచాల్సిన ప్రభుత్వాలు బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతూ దోచుకొతింటున్నారని ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా పాలకుల విధానాలను విసిగిపోయి ప్రజల తిరుగుబాటు చేస్తున్నారని ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపే ప్రజలు చూస్తున్నారని అనేక దేశాలను ఉదాహరిస్తూ గుర్తు చేశారు. నోట్లు సీట్ల కోసం ఎర్రజెండా ఎప్పుడు పని చేయలేదని పేదల సమస్యల పరిష్కారంతోపాటు వారి అభివృద్ధి కోసం రాజీలేని పోరాటాలు చేస్తుందని చెప్పారు. సమాజంలో మనుషులను మనిషిగా మనుషులుగా చూడాలని కులం మతం పేరిట వారిలో విద్వేషాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ప్రభుత్వాలపై విమర్శించారు. ఈ దేశానికి బిజెపి ఆర్ఎస్ఎస్ ఎంతో ప్రమాదకరమని, చరిత్రను వక్రీకరించి అబద్ధాలతో రాజకీయం చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం దేశ ప్రజలపై ఉందన్నారు. నిజాయితీ నిబద్ధతో పనిచేసే ఎర్రజెండా నాయకులు ఓట్లు రాలేదని ఏనాడు సిగ్గుపడలేదని, ఎర్ర జెండాకు ఓట్లు వేయని వారు సిగ్గుపడాలని చెప్పారు. దోపిడి ఉన్నంతవరకు పేద ప్రజల కోసం ఎర్రజెండా పోరాటాలు ఉద్యమాలు చేస్తుందనలన్నారు. మే డే స్ఫూర్తితో పాలకుల విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు టి.రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎం.రవినాయక్ డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావాండ్ల పాండు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ, పాదూరి శశిధర్రెడ్డి, వినోద్ నాయక్, రేమిడల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, ఆయూబ్, సీతారాములు, అంజద్, కార్మిక సంఘాల నాయకులు బీఎం.నాయుడు, కోడి రెక్క మల్లయ్య, శ్రీను, వేణు, రాంచంద్రు, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, అరుణ, గోవర్ధనా, మాధవరావు కార్మికులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికులను బానిసలుగా మార్చే 4లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుదాం....టీ మహేందర్ అధ్యక్షులు

## ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 1 ...ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజ్ దగ్గర యూనివర్సిటీ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి మహేందర్ మాట్లాడుతూ మేడే ఇది కేవలం ఒక దినం కాదు కార్మికుల రక్తంతో రాసిన చరిత్ర శ్రమ గౌరవం కోసం నిలిచిన స్ఫూర్తి జెండా 18వ శతాబ్దంలో చికాగో వీధుల్లో ప్రారంభమైన ఈ పోరాటం ఫ్యాక్టరీ గోడల మధ్య నలిగిన కార్మిక గుండెల చప్పుడుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికుల గుండెల్లో చోటు సంపాదించుకుంది అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా జరుపుకునే మేడే కార్మికుల త్యాగాలను ఐక్యతను సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాన్ని స్మరించే సందర్భం ఇది. 8 గంటల పని కోసం మొదటి అడుగు 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కార్మికుల జీవితాలను మార్చేసింది. కానీ కార్మికుల జీవితాల్లో దుర్భరమైన పరిస్థితులను తెచ్చి పెట్టింది కార్మికులు రోజుకు 12 గంటల నుండి 16 గంటల పని చేయించేవారు తక్కువ వేతనం ఇచ్చేవారు కష్టానికి తగిన వేతనం లేక జీవనం దుర్భరమైనటువంటి రోజులు గడిపారు ఫ్యాక్టరీలో గాలి లేదు వెలుతురు లేదు స్వేచ్ఛ లేదు కార్మికులు వ్యక్తి చాకిరి చేస్తూ దుర్భరమైనటువంటి జీవితాలను గడిపినటువంటి పరిస్థితి. పసి పిల్లలని కూడా చూడకుండా ఫ్యాక్టరీ పొగ పైపులని చిన్నపిల్లల్ని పైకి ఎక్కించి శుభ్రం చేయించుకున్నటువంటి దుర్మార్గమైనటువంటి రోజులవి ఈ అన్యాయానికి దోపిడీకి ఈ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఏర్పడి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 8 గంటల పని కోసం పోరాటం జరిగింది మొదటి అడుగు మేడే చరిత్రలో అత్యంత కీలకమైన సంఘటన 1886 లో అమెరికాలోని చికాగో నగరాల హే మార్కెట్ లో మూడు వేలమంది మాకు ఎనిమిది గంటలు కావాలని పోరాడితే యజమాన్యాలు కార్మికుల మీద దాడి చేసి లాఠీచార్జ్ చేస్తే ఇద్దరు కార్మికులు మరణించారు. కార్మికులు మరణించిన భయపడకుండా వాళ్ళ పోరాట స్ఫూర్తితో చికాగో నగరం మొత్తాన్ని కార్మికులను కదిలించేసింది ఆ పోరాట స్ఫూర్తితో లక్షలాదిమంది కార్మికులు రోడ్లమీదకు వచ్చి ఎనిమిది గంటల పని కోసం నినదించారు కార్మికుల పోరాటానికి భయపడినటువంటి యాజమాన్యాలు పోలీసుల సహకారంతో కార్మికులపై దాడి చేయించి కాల్పులు జరిపారు ఆ కాల్పుల్లో కార్మికులు చనిపోతే ఆ ప్రాంతం మొత్తం రక్తసిక్తం అయితే కార్మికులు తన భుజాన ఉన్న టవాలుని రక్తంలో ముంచి ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేముంది లేదు బానిస సంకెళ్లు తప్పని నినదించిన రోజే మేడే ఈ జెండా కార్మికుల రక్తంతో ఎరుపెక్కిన ఎర్రజెండా ప్రపంచ కార్మికులందరూ ఐక్యంగా జరుపుకుంటున్నటువంటి ఘనమైన చరిత్ర కలిగిన రోజే మేడే, మేడే కేవలం సెలవు దినం కాదు కార్మికుల శ్రమ గౌరవాన్ని ఐక్యతను సామాజిక న్యాయాన్ని గుర్తుచేసే జెండా ఏ మార్కెట్ స్వేరోలో రక్తంతో రాసిన చరిత్ర నుండి భారత వీధుల్లో నినదించే కార్మిక గొంతుల వరకు మేడే కార్మికుల పోరాట స్ఫూర్తిని రగిలిస్తుంది ఈ మేడే కార్మిక గౌరవాన్ని గుండెల్లో నింపుకొని న్యాయమైన సమాజం కోసం హే మార్కెట్ పోరాట వీరుల త్యాగాల స్ఫూర్తిని రగిలించి మన హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. అధికారంలోకి వచ్చిన మనువాద కేంద్ర ప్రభుత్వం పోరాడు సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను బానిసలుగా మార్చే ప్రమాదకర లేబర్ కోడులని తీసుకొస్తున్నటువంటి పరిస్థితి ఉంది ఎనిమిది గంటల పనిని తీసేసి 12 గంటల పనిని అమల్లోకి తీసుకురావాలన్నటువంటి తీవ్ర ప్రయత్నంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుంది. మే డే స్ఫూర్తితో లేబర్ కూడా వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పనిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో గత నాలుగు సంవత్సరాల నుండి వేతనాలు పెంచకుండా కార్మికుల్ని కట్టు బానిసలుగా పని చేస్తున్నటువంటి పరిస్థితి ఉందని వెంటనే కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, ఉపాధ్యక్షులు,నాగరాజు సహాయ కార్యదర్శి నాగ పాషా, శ్రీనివాస్ సీతయ్య మోహన్,అంజమ్మ, వీరేష్,అనిల్ నాయకులు అనిల్ లక్ష్మి రాణి, అరుణ వెంకటమ్మ ప్రమీల రాజు వెంకటేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ , ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, దేశపతి శ్రీనివాస్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం, బిసి కమిషన్ మాజీ సభ్యుడు జూలూరి గౌరీ శంకర్, మాట్లాడుతూ ప్రభాకర్ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఆయన ఉద్యోగ విరమణ పొందినప్పటికీ విశ్రాంత జీవితంలో సమాజానికి అనేక రకాలుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు చేత నిర్వహించిన చిత్రకళా ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సిం, మాజీ జెడ్పీ చైర్మన్ సిడి.రవికుమార్, మానవ హక్కుల వేదిక నాయకుడు పి.సుబ్బారావు, భువనగిరి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, సాహితీవేత్తలు ఉప్పల పద్మ, పెరుమాళ్ళ ఆనంద్ ,సాగర్ల సత్తయ్య, పందుల సైదులు, నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, పగిడి రామలింగయ్య, తాళ్లపల్లి రవి తలకొప్పుల సైదులు, దైద శ్రీనివాస్, దైవ సత్యం, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, మహమ్మద్ సాజిద్, బకాల్వాడ జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మే డే అమరుల స్ఫూర్తితో కార్మిక పోరాటాలను ఉధృతం చేయండి

## పగడాల యాదయ్య సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి



**వార్త మిర్రర్,తుర్కయంజాల్ :**మేడే అమరుల స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పాలకవర్గాల నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని తుర్కయంజాల్ పట్టణంలో సిపిఎం పార్టీ మరియు సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు ఎర్రజెండాలను ఎగరవేసి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నాగార్జున సాగర్ రహదారిపై కార్మిక హక్కులను కాపాడుకుంటామని కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రతిఘటిస్తామని కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున కార్మికులతో ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య,సిఐటియు జిల్లా నాయకులు కాడిగళ్ల భాస్కర్ లు మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం 10 నుండి 16 గంటలు పని దినం ఉంటే దాన్ని తగ్గించుకునేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నాటి కార్మిక వర్గం పోరాడిన దాని కొనియాడారు మేడే పోరాట అమరుల స్ఫూర్తితో కార్మికులంతా చైతన్యమై పెట్టుబడుదారుల కార్పొరేట్ మతోన్మాదుల దోపిడీ దాడులు అణచివేతలు వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి కార్మిక వర్గ పోరాటాలను మరింత ఉధృతం చేయాలని అన్నారు ఆధునిక యంత్రాలు కంప్యూటర్లు రోబోలు ప్రవేశించిన నేటి కాలంలో తక్కువ పనితో ఎక్కువ ఉత్పత్తి జరుగుతున్నది కాబట్టి ఎనిమిది గంటల పనిని 7 గంటలు, 6 రోజుల పనిని ఐదు రోజులకు తగ్గించాలని పాలకవర్గాలను డిమాండ్ చేశారు కనుక చైతన్యతమైన కార్మిక వర్గం ఇతర పీడిత ప్రజానీకం నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం కొనసాగిస్తూనే పెట్టుబడిదారీ విధానంలోని డొల్లతనాన్ని ఎప్పటికప్పుడు బహిర్గతం చేయడం కోసం కృషి చేయాలని అన్నారు శ్రమ దోపిడీ నుండి విముక్తి కలిగించే ప్రత్యామ్నాయ సమాజాన్ని నిర్మించడంలో కార్మిక వర్గం అగ్ర భాగాన నిలబడాలని అన్నారు ఈ సందర్భంగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్, తుర్కయంజాల్ మున్సిపల్ సిఐటియు నాయకులు ఎం సత్యనారాయణ, జె ఆశీర్వాదం, అడ్వకేట్ కె అరుణ్ కుమార్, ఐ భాస్కర్, కే శారద,బి శంకరయ్య, ఏ మాధవరెడ్డి, ఎండి జాఫర్ భాయ్, పి మధు, ఎన్ యాదగిరి,కార్మిక సంఘాల నాయకులు దాసు, నగేష్, కృష్ణ, కుమార్ యాదవ్, అంజయ్య,యాకయ్య,పరమేష్, సురేష్,అమీర్,శంకర్, పొన్నమ్మ,పుష్పమ్మ, అరుణ,లక్ష్మమ్మ, జ్యోతి, దీపిక, భూలక్ష్మి, లలిత,పారిజాత, రామకృష్ణ, వసురయ్య, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంబించాలని వీరపూర్ రైతుల ధర్నా

## రోడ్డుపై బైఠాయించి రైతులు ఆందోళన

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1:**వరి కోతలు ప్రారంభమై నెల రోజులైనా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదంటూ రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఉప్పుమడుగు వద్ద గురువారం ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కోసి ధాన్యాన్ని ధోబి ఘాట్ వద్ద కుప్పలు పోసి చాలా రోజులవుతున్న అధికారులు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని మండి పడ్డారు. అకాల వర్షాలు పడి ధాన్యం తడుస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు



వాపోయారు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి జిల్లా సహకార అధికారి సిహెచ్.మనోజ్ కుమార్, తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం, డిప్యూటీ తహసీల్దార్ గణేష్, రాయికల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రావు లు చేరుకొని రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపి ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుమడుగు ప్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి, వైస్ చైర్మన్ దుంపల స్వామిరెడ్డి, రైతులు దిండిగాల రామస్వామి, మాద రాజేశం, ముక్కెర నరేష్, మల్లీక్ అహ్మద్, వెంకటేష్, మహిపాల్, గంగాధర్, ఇస్మాయిల్, పల్లి మల్లయ్య, రాయమల్లు, భూమయ్య బోలిశెట్టి ముత్యాలు, చెట్లపెల్లి అంజయ్య, నర్సయ్య, రాజు, చెదలు శంకర్, సోమరాజు, చెదలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.